# Dr. B.R.R. Govt Degree College

Jadcherla, Mahabubnagar

## Department Of Telugu

## Students' Group Project Work

## 2021 -2022

## TOPIC:Janapada Geyalu – Rakalu
## (Types Of Folk Songs)

Scanned with OKEN Scanner

## Dr. B. R. R. Government Degree College, Jadcherla, Mahbub Nagar

# Department of Telugu

## Certificate

Academic year 2021 - 22 Project work prescribed for BA / BCom / B.Sc first / second / thirdyear students -the advice of the supervisor , completed and submitted as per instructions. Topic – Janapada Geyalu – Rakalu (Types of Folk Songs)

| S.No | Admission No | Name Of the Student | Group | Sign |
|---|---|---|---|---|
| 1 | 210330064411001 | A.Pushpalatha | MPC E/M Ist | Pushpa |
| 2 | 210330064411004 | B.Rajeshwari | ,, | Raje[illegible] |
| 3 | 210330064411005 | B.Mamatha | ,, | [illegible] |
| 4 | 210330064411007 | B.David Living Stone Moody | ,, | David |
| 5 | 210330064411009 | C.Balakrishna | ,, | Balu |
| | | | | |

This is to certify that these students have completed the above project work as a team

Supervisors (A. Yadaiah)

I/C [illegible]
Head of the Department

Principal

PRINCIPAL
Dr B R R Government Degree College
Jadcherla

Scanned with OKEN Scanner

**3. Project Name :-**
**Janapada Geyalu Rakalu**
**(Types of folk songs)**
**Participating students:5**

**Need of the project:-**

Folklore is a part of culture which is combined with a way of life.
It is true that at the time of changing society, people are ignoring their way of life due to the fact that they are ignoring the source of origin. Therefore, in order to bring out their folk style, it has been revealed how they have interwoven the songs sung by the people in the folklore.This gives them a chance to relive their culture and lead a healthy and peaceful lifestyle..

**Project Aims &Objectives:-**

1.To Know what is folklore?
2. To know the uses of folklore
3. To know the types of folk songs
4. To know the causes of folk origin.
5. To introduce folk songs that have influenced the society

**Project outcome:-**

This project made the students aware of the origins of folklore,the reasons behind the emergence of folklore ,how folklore is a link between society and how folklore contributes to the preservation of culture and the development of culture in today's generation.

Scanned with OKEN Scanner

# జానపద గేయాలు - రకాలు :

## ఉపోద్ఘాతము :-

జానపద సాహిత్యమనగానే గుర్తుకువచ్చేది గేయము. పదాలను - పాటలను జానపదులు పిలుచుకునే లయాత్మక రచనలు జానపద గేయాలు. ఈ గేయాలలో ఆయా ప్రాంత ప్రజల భావోద్వేగం, దైనందిన జీవితం, చరిత్ర, సంస్కృతి, భాష మొదలైనవి కనిపిస్తాయి. సామాజిక ప్రచారం, సరళభావం, జనప్రియత్వం వీటి లక్షణాలు. సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన ఈ జానపద గేయాల్లోని ఔన్నత్యాన్ని తెలుసుకుందాం.

## → పౌరాణిక గేయాలు :-

శిష్ట సాహిత్యంలో మాదిరే జానపద గేయాలకు కూడా పురాణేతిహాసాల నుంచి కథా వస్తువు స్వీకరించారు. రామాయణములో అనువాదాలలో మూలంలో లేని గాథలు ఎన్నో కొన వస్తున్నాయి. జానపద గేయాలలో దాదాపు ప్రసిద్ధ పౌరాణిక గాథలన్నీ ఉన్నాయి. పౌరాణిక గాథలపైన మన గ్రామీణులు గొప్ప భక్తి ప్రమవిశ్వాసాలు చూపుతారు. పురాణాలలోని అమూల్యమైన ఉపదేశాలను - విద్యావంతులు పాటించి చదువుకొని అర్థం చేసుకుంటారు. కాగా పామరులు పాటనే జానపదులుగా అర్థం చేసుకుంటారు. ఈ ఉపదేశాలను అర్థం చేసుకొని విధంగా జానపదులుగా పొందుపరుస్తారు.

సీతాకల్యాణం, పుత్రకామేష్టి, శ్రీరాముల ఉగ్గుపాట, రాఘవ కల్యాణం, రాములవారి అలక, సుగ్రీవ విజయం, అంగద రాయబారం, లక్ష్మణ మూర్ఛ, లంకాయాగం, శ్రీరామపట్టాభిషేకం

ఊళ్ళల్లో వీధి నిండా తరతరములు రామాయణాలనే కాక ఘట్టాలను వివరిస్తున్నారు.

**చారిత్రక గేయాలు :-** వీర గీతాల ధ్యేయం ఉల్లాసానికి మాత్రమే కాదు అవి వీరు వీర గీతాలు కేవలం వీరత్వానికి దేశభక్తి ఉద్భవించి ఉద్దీపింప చేస్తాయి. తెలుగునాడు తాల నుండి వీరరసముగా వాసికెక్కింది ఈ సీమలో ఎందరో వీరాధివీరులు జనించారు. ఇచట పుట్టిన చిగురు కొమ్మైనా చేవగలదా

మీయాసాబ్ కథ, సోమేశ్వరరావు కథ రాణి శంకరమ్మ కథ, సత్తి వెంకటరెడ్డి కథ, సదాశివరెడ్డి కథ పర్వతాల మల్లారెడ్డి కథ, సర్వాయి పాపన్న కథ, బెల్లారి కొండ రాయుని కథ కుమురం రాముని కథ తెలంగాణా బహుళ ప్రచారం పొందిన వీర గీతాల పల్నాటి వీర కథలు కాటమరాజు కథ దేశింగురాజు కథ, బొబ్బిలి కథ, పెద్దాపురం కోడిపందెల కథ అల్లూరి సీతారామరాజు కథ మొ॥ ఆంధ్ర ప్రాంతమంతట ప్రచారం పొందినాయి మహాభారత కాలం నుంచి సమరనీతి ప్రకారం ద్వంద్వ యుద్ధం జరిగినప్పుడు ఒక వీరునితో శత్రు దళం నుంచి ఒక్కడు మాత్రమే తలపడాలి. అలాగా ఒక వీరుని పై పెక్కుమంది తలపడి. అతన్ని పరిమార్చినప్పయితే ప్రజల దృష్టిలో అది వీరమరణం అవుతుంది. కాలక్రమంలో అతనిని జానపదులు దైవ సమానుడుగా

హైదరాబాద్ విమోచనోద్యమంలో అసువులు బాసిన వీరుల గాథలు ఆంధ్ర దేశమంతటా ప్రచారంలోకి వస్తున్నాయి.

→ **పారమార్థిక గేయాలు :-** భక్తి, కర్మ, జ్ఞాన మార్గాలు కలిగిన మోక్ష సాధనాలని భారతీయుల విశ్వాసం తెలుగునాట శైవ వైష్ణవాది కీర్తనలు వేల సంఖ్యలో ప్రజాబాహుళ్యంలో అధిక ప్రచారం పొందుతాయి. అదృష్టవశాత్తూ అలా ప్రాచుర్యం పొందిన భక్తి గీతాలు కొన్ని మనకు లభ్యమవుతున్నాయి. ఈ భక్తి గీతాలు పాడుకుంటూ జంగం వారు హరిదాసులు తమ జీవనాన్ని సాగించుకుంటూరు అని వారి జీవనోపాధి, భద్రాచలం రామదాసు కీర్తనలు తూము నరసింహదాసు కీర్తనలు వరాహనరసదాసు, ప్రకాశదాసు, వెంకటదాసు కీర్తనలు తెలుగు సీమ అంతటా వినిపిస్తాయి. పదములు మేలుకొలుపులు - భూపాళములు, లాలిపాటలు, జోలపాటలు మంగళహారతులు స్తోత్రములు తారావళులు, నామావళులు కూడా కీర్తనల కిందికి వస్తాయి.

భారత దేశం తత్వవేత్తలకు పుట్టినిల్లు వంటిదైతే - కాక సామాన్యులు సైతం వేదాంత సత్యాలను పాడుకుంటారు. వాటిని గురించి చర్చించుకుంటారు. వేదాంతతత్వాలు అని అంటారు. సంఘం వ్యవస్థలని కులభేదాలు విమర్శించే తత్వాలను ఈ గీతాలలో ఖండించారు. వరలక్ష్మి పాట శ్రావణ శుక్రవారపు పాట తులసి పాట లక్ష్మీపతుల పాట కామేశ్వర పాట మొ॥ నోముల పాటలు - బాడెకల

→ శ్రామికుల గేయాలు:-

కవిత్వం కేవలం ఉల్లాసం కల్గించేందుకు కాక కష్టనివారణ కోసం కూడా ఉపయోగిస్తుంది. స్త్రీ, పురుషులు కాయకష్టం చేసుకునేటప్పుడు శ్రమ కనబడకుండా ఉండేందుకు అప్రయత్నంగా వారి నోట నుండి కూని రాగాలు వెలువడుతాయి. సామూహిక కర్తవ్యాంలో ఇటువంటి రాగాలు జానపద గేయాలుగా పరిణమించి క్రమంగా వ్యాప్తి చెందుతాయి. పిండి విసురుతున్నప్పుడు, ఇల్లు అలుకుతున్నప్పుడు ధాన్యం దంచుతున్నప్పుడు నాగలితో దున్నుతున్నప్పుడు నాట్లు వేస్తున్నప్పుడు పొలానికి నీరు పెడుతున్నప్పుడు విత్తనాలు చల్లుతున్నప్పుడు పడవ లాగుతున్నప్పుడు రాళ్ళు కొడుతున్నప్పుడు బరువులు మోస్తున్నప్పుడు రోడ్డు రోలర్ లాగుతున్నప్పుడు ఇంటి కప్పులు వేస్తున్నప్పుడు పల్లకి మోస్తున్నప్పుడు రకరకాల పాటలు పాడుతారు. ఈ పాటలు పాడుతూ పని చేయడం వల్ల హృదయంలోనూ మనస్సులోనూ ఉండే బాధ తొలగిపోవటమే కాక శారీరక శ్రమ కూడా తెలియదు. శ్రామిక గీతాలలో వస్తువేదైనా ఉండవచ్చు. వృత్తికి సంబంధించిన పాటలు శ్రామికులు పాడుకుంటారు. శ్రామికుల గేయాలన్నీ సాధారణంగా వారి పనిపాట్లకు అనుగుణంగా ఉంటాయి. శ్రామికుల శరీర భాగాలు కదలికలో ~~ఉచ్ఛ్వా~~ ఉచ్ఛ్వాసనిశ్వాసాల్లో ఈ గీతాలకు తాళలయలు సమకూరుతాయి.

Scanned with OKEN Scanner